ఉత్తమ ఫలితాలు సాధించాలి

మేడ్చల్ రూరల్: విద్యార్థుల ఉత్తీర్ణత ఫలితాలు పెంచే దిశగా కృషిచేయాలని మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కిషన్ అన్నారు. గురువారం మేడ్చల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల పరిశీలన అనంతరం తగిన సూచనలు చేశారు. కళాశాలలో జరుగుతున్న స్టడీ అవర్స్‌ను కొనసాగిస్తూ ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఘట్‌కేసర్ నాయకులు



ఘట్‌కేసర్: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కను ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మెట్టు రమేష్, ఎదులాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రాజేందర్ గౌడ్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్, మంతెన సాయిరెడ్డి ఉన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన



శామీర్‌పేట్: ప్రజల వద్దకే పాలన వచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడ తోటకూర వజ్రేష్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దమర్రి, మూడు చింతలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంసీ పల్లి మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, యూత్ అధ్యక్షుడు వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జగన్నాథం, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్ రూరల్: కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని మేడ్చల్ బీజేపీ నాయకులు డిమాండ్‌చేశారు. ఈ మేరకు మేడ్చల్‌లో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడటంతో పాటు, పరిమితికి మించిన అక్రమ కట్టడాల చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం వారు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

గోదాములను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

కీసర: కీసరలోని పౌరసరఫరాల సంస్థ గోదాములను గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.వి జయేందర్‌రెడ్డి పరిశీలించారు. గోదాంలోని బియ్యం, ఇతర సామాగ్రి నిల్వలను, రికార్డులను పరిశీలించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. రాజేందర్, కీసర మండల తహసీల్దార్ అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



గోదాములను తనిఖీచేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



మేడ్చల్ రూరల్: అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలను మండలంలోని గ్రామాల్లో రామభక్తులు, బీజేపీ నాయకులు గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామంలోని వీధుల్లో సీతారామ చంద్రులను పల్లకిలో ఊరేగిస్తూ అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు పల్లకీ సేవ వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా అయోధ్య శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

కీసర: అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతల కలశాల శోభాయాత్ర గురువారం కీసరలో వైభవంగా జరిగింది. గ్రామానికి చేరుకున్న అక్షింతల కలశాలను గ్రామదేవత శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద స్వాగతం పలికిన గ్రామపెద్దలు, పురప్రముఖులు, భక్తులు మంగళవాయిద్యాలతో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయానికి ఊరేగింపుగా తెచ్చిపూజలు నిర్వహించారు. శుక్రవారం కీసరలో అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు కీసర శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రతినిధులు తెలిపారు.



కీసరలో శ్రీరామఅక్షింతల శోభాయాత్ర

ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ




సైదోనిగడ్డ తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ, తహశీల్దార్

మేడ్చల్ రూరల్: గుండ్ల పోచంపల్లి, మేడ్చల్ మున్సిపాలిటీలతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం గురువారం కొనసాగింది. మండలంలోని సైదోనిగడ్డ తండాలో ఆర్డీఓ నర్సింహారెడ్డి, మేడ్చల్ తహశీల్దార్ శైలజ కార్యక్రమాన్ని పరిశీలించారు. అభయహస్తం దరఖాస్తులు అందుతున్న తీరు, ఏఏ పథకాలను దరఖాస్తు చేసుకుంటున్నారు అనే వివరాలను స్థానిక అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పేట్రేగిపోతున్న డంపింగ్ ముఠా

- రసాయన వ్యర్థాల డంపింగ్‌గా జీడిమెట్ల
- ఓ పార్టీకి చెందిన లీడర్ సోదరుడే ముఠా నాయకుడు
- ముడుపులు తీసుకుని మౌనం వహిస్తున్న అధికారులు



డంపింగ్ చేసి వెళ్లిపోతున్న ట్యాంకర్

జీడిమెట్ల: జీడిమెట్లలో కెమికల్ డంపింగ్ మాఫియా పెట్రేగిపోతుంది.. దూరప్రాంతాల నుంచి రసాయనాలను ట్యాంకర్లలో తీసుకువచ్చి జీడిమెట్లలో డంప్ చేస్తున్నారు. రసాయనాల డంపింగ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండటంతో ట్యాంకర్లు కొనుక్కుని సాఫీగా జంకు లేకుండా గలీజు పనికి తెగబడుతున్నారు. 2017వ సంవత్సరంలో జీడిమెట్లలోని ఓ మూసివేసిన పరిశ్రమ అవరణలో పెద్ద డంపింగ్ కేంద్రం బయటపడింది. అప్పట్లో ఈ విషయం రాష్ట్రంలోనే హాట్ టాఫిక్‌గా మారింది. కాని డంపింగ్‌కు పాల్పడిన ముఠా మాత్రం అధికారులకు లంచాలు ఇచ్చి కేసు నుంచి బయటపడ్డారని అప్పట్లో బహిరంగంగానే వినిపించింది.

చౌటుప్పల్,గడ్డపోతారం,ప్రాంతాల నుంచి తీసుకువచ్చి జీడిమెట్లలో డంపింగ్..

కొంతమంది డంపింగ్ దందా నిర్వహించే గ్యాంగ్ సభ్యులు ఒక ముఠాగా ఏర్పడుతున్నారు. వీరు చౌటుప్పల్, గడ్డపోతారం, గాగిల్లాపూర్, బొంతపల్లిలోని పలు పరిశ్రమల్లో వ్యర్థ రసాయనాలను తరలించేందుకు ఒక్కో ట్యాంకర్‌కు 50వేల రూపాయలు అని ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. నేరుగా రసాయనాలను రాత్రిపూట తీసుకువచ్చి జీడిమెట్లలో డంప్ చేసి గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోతున్నారు.

ఓ పార్టీకి చెందిన నాయకుడి సోదరుడే ముఠా నాయకుడు..

సూరారం కాలనీకి చెందిన ఓ పార్టీ నాయకుడి సోదరుడు ప్రస్తుతం డంపింగ్ దందాలో నాయకుడని అందరూ బహిరంగంగానే చెప్తున్నారు. ఇతగాడు మరికొంతమందితో కలిసి ట్యాంకర్లను కొనుగోలు చేసి దందాను కొనసాగిస్తున్నారు. ఆయన డంపింగ్ ముఠా నుంచి ప్రతినెల డబ్బులు వసూలు చేస్తూ పోలీసులు, పీసీబీ అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు డంపింగ్ చేసేవారే నేరుగా చెబుతున్నారు.

జీడిమెట్లలో మాత్రమే డంపింగ్ ఎందుకు?

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఫేజ్–3లో రాత్రి 12గంటల తర్వాత జనసందోహం తక్కువగా ఉంటుంది. దీంతో డంపింగ్ ముఠా ఇదే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకున్నారు. ట్యాంకర్ స్పాట్‌కు వచ్చేకంటే ముందే రెండు బైక్‌లలో వారి మనుషులు అక్కడికి వచ్చేస్తారు. ట్యాంకర్ ముందు మరో కారులో వీరు వస్తూ మెల్లిగా ట్యాంకర్‌ను స్పాట్‌కు తీసుకువస్తారు. 10నిమిషాల్లో రసాయనాలను డంప్ చేసి అక్కడ నుంచి జంప్ అవుతారు.

పోలీసులు, పీసీబీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తారు..

డంపింగ్ ముఠా ముందుగానే సంబంధించిన పోలీసులు, పీసీబీ సిబ్బందితో మాట్లాడుకుంటారు. దీంతో వారు ట్యాంకర్లు వచ్చి స్పాట్‌లో డంపింగ్ చేసి వెళ్లిన సైలెంట్‌గా ఉండిపోతారు. అధికారుల అలసత్వమే వీరికి అనుకూలంగా మారింది. ఇక డంపింగ్ చేసే ప్రాంతంలో ఉండే వాచ్‌మెన్‌లకు 500 వందల రూపాయలు ఇచ్చి ఎవరికి చెప్ప వద్దని మేనేజ్ చేస్తున్నట్లు తెలుస్తుంది.



వారం క్రితం పట్టుబడిన ట్యాంకర్ జీడిమెట్ల పీఎస్‌లో..

కఠిన చర్యలు తీసుకోకపోతే ఇక కాలుష్యమే..

ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని సదరు డంపింగ్ ముఠాపట్ల కఠినంగా వ్యవహరించకపోతే జీడిమెట్ల కాలుష్య కేంద్రంగా మారుతుందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు డంపింగ్ ముఠాను ఎంతవరకు కట్టడి చేస్తారో వేచి చూద్దాం..

మల్కాజిగిరి జిల్లా కోర్టు పనులకు శంకుస్థాపన

అల్వాల్: చట్టాలను అందరూ గౌరవించాలని మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు అన్నారు. నేరేడ్‌మెట్‌లో రూ.90 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్కాజిగిరి జిల్లా కోర్టు శంకుస్థాపన పనులను గురువారం మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పూజ, ఫస్ట్ జూనియర్ జడ్జి అరుణ్‌తేజ్, థర్డ్ జూనియర్ జడ్జి చిరాగ్‌మెహతా, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజుయాదవ్, వైస్ ప్రెసిడెంట్ కిరిట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి జిల్లా కోర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మధుసూదన్‌రావు

నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

అల్వాల్: మల్కాజిగిరి బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ కోసం కేటాయించిన స్థలం సమస్యపై వారు ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా రామచందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రాజుయాదవ్, కోశాధికారి ఆర్.రంజిత, లైబ్రరీ సెక్రటరీ మురళి, కార్యవర్గ సభ్యులు భరత్, సుకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు

అల్వాల్: తెలంగాణ గెజిటెడ్, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ముందు నుంచి ఉన్న తమకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, కొన్ని ఉద్యోగ సంఘాల స్వార్థం వల్ల తమను నిర్లక్ష్యం చేయడంతో తమకు పదోన్నతి, పలు విషయాల్లో అన్యాయం జరిగిందన్నారు. తమకు న్యాయం చేయాలని వారు ఆయనను కోరారు. సంఘాల నాయకులు ఎలూరు శ్రీనివాస్‌రావు, తాజ్‌మోహన్‌రెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



రామయ్య కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం



ఆహ్వానం ప్రతాన్ని అందజేస్తున్న మల్కా కొమరయ్య, యశస్వీ

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈ నెల 6వ తేదీన శ్రీత్రిదండి శ్రీమన్నారయణ రామానుజ చిన జీయర్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీతారామ కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ గురువారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి ప్రహ్లాద్ జోషి, ఎంపీ లక్ష్మణ్‌కు ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని డీపీఎస్ విద్యా సంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య అందజేశారు. దాదాపు 15 వేల మంది కల్యాణ మహోత్సవానికి హాజరుకానుండగా దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామని డీపీఎస్ సీఓఓ మల్కా యశస్వి తెలిపారు.

చిలుకానగర్‌లో వార్డు కార్యాలయం ప్రారంభం



ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్ వార్డు కార్యాలయం మొదటి అంతస్తు భవనాన్ని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అంతకుముందు వార్డు కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి సత్యనారాయణ వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ నగర ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించడంలో ముందుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, పల్లె నర్సింగరావు, కొండల్ రెడ్డి, జగన్, వీబీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి లీడర్‌షిప్‌పై సదస్సు

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన పాఠశాలల లీడర్స్, శిక్షకులు మరింతగా నాయకత్వ నైపుణ్యాన్ని అందుకునేలా మిచిగన్‌కు చెందిన మిచిగన్ మార్షల్ ఫ్యామిలీ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యా సంస్థ గ్లోబ్‌స్టార్ కన్సల్టింగ్ సర్వీసెస్‌తో కలిసి లీడర్‌షిప్ సదస్సును నిర్వహించనుంది. ఈ నెల 28 నుంచి దేశవ్యాప్తంగా ముంబై, ఢిల్లీ సహా పలు నగరాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని నిర్వాహక సంస్థ ప్రతినిధులు ఓ సమావేశంలో తెలిపారు. దీనిలో పాఠశాల లీడర్లు, శిక్షకులకు శిక్షణ లభిస్తుందని, ఆసక్తి కలిగిన వారు https:// globestarcs.com /ummarsal-globestar-education-summit-2024 దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కుక్కల బెడద నివారణకు రూ. 5 లక్షలు మంజూరు

ఘట్‌కేసర్: కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు చైర్‌పర్సన్ పావని జంగయ్య అధ్యక్షతన ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పాలకవర్గం గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలో పందులు, కోతుల బెడదను నివారించినట్లు కుక్కల బెడదను కూడా నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుక్కల నియంత్రణ కోసం రూ. 5 లక్షలు కేటాయించేందుకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారన్నారు. కొండాపూర్‌లోయానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం కోసం నిధులు కేటాయించామన్నారు. వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ పావని జంగయ్య

ప్రజాపాలనకు విశేష స్పందన



నాగారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్రకుమార్

కీసర: నాగారం మున్సిపాలిటీలో ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన లభిస్తోందని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 14, 15, 20 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన మున్సిపల్‌క మిషనర్ రాజేంద్రకుమార్‌తో కలిసి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. 7926 మంది ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోగా, 2482 ఇతర దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని 18వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, కమిషనర్ రాజమల్లయ్యలు పరిశీలించారు. వైస్ చైర్మెన్లు బండారిమల్లేష్ యాదవ్, మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి

జవహర్‌నగర్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ రామలింగం తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాపాలన కేంద్రాలను ఆయన పరిశీలించారు. మొత్తం 1662 దరఖాస్తులు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో డీఈ మాధవచారి, కార్పొరేటర్లు, మున్సిపల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన ప్రతాపసింగారం సర్పంచ్ శివశంకర్ తదితరులు

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఘట్‌కేసర్: మండలంలోని ప్రతాపసింగారం గ్రామాభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆ గ్రామ ప్రతినిధులు గురువారం కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లారెడ్డిని కలిసిన వారిలో సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు గోవర్ధన్, సుధాకర్, హంసమ్మ, శ్రీనివాస్ గౌడ్, లలిత సత్యనారాయణ, భార్గవి శివకుమార్ తదితరులున్నారు.

ఆకట్టుకున్న నాట్యోత్సవ్

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో గల సెయింట్ పీటర్స్ కళాశాలలో టాప్స్ సొల్యూషన్ ఆధ్వర్యంలో బృందావన్ నాట్యోత్సవ్ 2024 గురువారం నిర్వహించారు. స్టూడెంట్ కౌన్సిల్ సహకారంతో చేపట్టిన కార్యక్రమంలో కళల ప్రాముఖ్యత, విశ్వకళలను తెలుపుతూ చెన్నై కళాక్షేత్ర ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ సంగీత టీచర్ శోభన, సాధన డ్యాన్స్ డైరెక్టర్ శేషాద్రి, వీరేంద్ర, అపర్ణ సుందరం, కృష్ణగిరి తదితర కళాకారులు తమ నాట్యాన్ని, కళలను ప్రదర్శించి విద్యార్థులను ఆకట్టుకున్నారు.



ప్రభుత్వం విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తోంది

మేడ్చల్ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ నాగేష్

చింతల్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని మేడ్చల్ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ నాగేష్ ఆరోపించారు. ఏబీవీపీ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో తరగతికి కేవలం ఒక్కరే ఉపాధ్యాయులు ఉండటంతో నాణ్యతమైన విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం కూడా విఫలమైందన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లు, మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

◆ రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఈరోజు వరకు విద్యాశాఖ మంత్రిని ఎందుకు ఖరారు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.5316 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యా సంస్థలపై దృష్టిసారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు పక్కా భవనాలు నిర్మించే వరకు ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మృత్యుంజయ, చరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చింతల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

ఘనంగా శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు

దుండిగల్: మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లంపేటలో కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అమర్, బాలకృష్ణ, నరసింహ, రమేశ్, లక్ష్మణ్, కోటేశ్, ప్రశాంత్, నందు, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చర్చిగాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ నేతలు సుధాకర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను నిర్వహించారు. నవ జ్యోతినికేతన్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్‌నాయక్, రవినాయక్, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



శంభీపూర్ రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, అనంతస్వామి

కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం

కాచిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా సంక్షేమం, ప్రగతి, అభివృద్ధి, కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ గోల్నాక డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఫరీద్ అన్నారు. గురువారం కృష్ణానగర్ బస్తీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో ప్రజలకు ఆరు గ్యారంటీల దరఖాస్తు అభయ హస్తం దరఖాస్తులను ఆయన పంపిణీ చేశారు. ప్రజా పాలన ద్వారా వంద రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించి కాంగ్రెస్ పాలన చూపిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకోవాలని సూచించారు. నేతలు ఉపేందర్, ఎ.నర్సింగ్ రావు, ఎ.కిషోర్, ఎ.బాలకృష్ణ, ఎం.సత్యనారాయణ, ఉమేష్ బాబు, జి.వికాస్, ఎ.కిషోర్, వీరస్వామి, ఆరీఫ్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.67 OF 2023

Between:
Kadempalli Swapna
And others ...Petitioners
and
Yadagiri
and others ...Respondents
To
R-2 Midunapu Balakrishna S/o M.Yadagiri, R/o H.No.10-39, Grampanchayat Road, Medchal Village, Medchal-Malkajgiri District -501401

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, R/w Section 140 (c) of A.P.M.V.Act, 1989 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Petition and the matter is posted to 01.02.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.
(BY ORDER OF THE COURT)
Sd/- M/s.SRI DHARMA LAW ASSO.,
B.GURUVAIAH GOUD, Advocate,
H.No.6-35/1/9/7/A/1, Road No.9, New Ayodhya Nagar, Balapur X Roads, Meerpet, Hyderabad-97.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220387